


కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 203 | శనివారం 26 జూలై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

# ఆయన లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదు..



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల అంశం, సోనియా లేఖపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పట్నం వివేకానంద, బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ నిర్వహించిన ప్రెస్ మీట్లో రేవంత్ వ్యాఖ్యలను ఘాటుగా తప్పుబట్టారు. ఈ సమావేశంలో భాగంగా.. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాసిన లేఖను తనకు ఆస్కార్ లాంటిదని రేవంత్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అందులో ఆమె కేవలం పవర్ పాయింట్ సమావేశానికి తాను హాజరు కాలేనన్న అంశాన్ని మాత్రమే ప్రస్తావించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ గాంధీ కుటుంబానికి చిరునవ్వులు పండించే ప్రయత్నంలో ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు.

# ఏ ప్రభుత్వం అయినా బీసీలకు తల వంచాల్సిందే..

## మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** బీసీలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. వెనుకబడిన వారి కోసం రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే తెలంగాణలో చేసి చూపించామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఏ ప్రభుత్వమైనా తలవంచాల్సిందే అని కీలక ప్రకటన చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు సాధ్యమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించడం చేతకాకపోతే రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# హెచ్‌సీఏ జనరల్ సెక్రెటరీ దేవరాజ్ అరెస్ట్..



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అవకతవకల కేసులో మరో కీలక పరిణామం వెలుగులోకి వచ్చింది. హెచ్‌సీఏ జనరల్ సెక్రెటరీ దేవరాజ్‌ను శుక్రవారం సాయంత్రం సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# ఎస్తోనియా తో తెలంగాణ ప్రభుత్వ పరస్పర సహకారం..



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** ఇ-గవర్నెన్స్ , హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్ లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన 'ఎస్తోనియా' సహకారం తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ రెండు రంగాల్లో ఎస్తోనియా దేశం అగ్రగామిగా ఎదగడం అబ్బురపరుస్తోందని ఆయన ప్రశంసించారు. శుక్రవారం ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో సచివాలయంలో తనను కలిసిన వాణిజ్య ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. వీరిలో ఇన్ఫర్మేషన్ , కమ్యూనికేషన్ టెక్నాలజి , కృత్రిమ మేధ , రోబోటిక్స్ , ఆరోగ్యరంగాల ప్రతినిధులున్నారు.

# హీరోయిన్ల ఫోన్లను రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారు



- రేవంత్ రెడ్డి ప్రైవేట్ హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లు హ్యాక్ చేయిస్తున్నారని తీవ్ర ఆరోపణ
- ఫోన్లు ట్యాప్ చేస్తూ దౌర్జన్యంగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- కేబినెట్ సమావేశం రద్దుకు అసలైన కారణం ఫోన్ ట్యాపింగ్ పంచాయతీ
- కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని కౌశిక్ రెడ్డి ఆరోపణ

# మెట్రోపై రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన లేదు..

## సీఎం పచ్చి అబద్ధాలు..!



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డీపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటుందన్నారు.

# ఐఏఎస్ శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్ కొట్టివేత..



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** ఓబులాపురం మైనింగ్ కేసు లో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి కి ఊహించని షాక్ తగిలింది. కేసు నుంచి తనకు విముక్తి కల్పించాలని ఇటీవలే ఆమె సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ చేపట్టిన కోర్టు ఆమె పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# రేవంత్ రెడ్డి బీసీ సమాజాన్ని అవమానించారు: రామచంద్రరావు



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ సెటైర్లు వేశారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు, ఆయన కులం ఏంటి?" అని ప్రశ్నించారు. అయితే, పార్టీలో పోస్టుల కోసం ఒత్తిడి చేయొద్దు అన్నారు. మనం అందరం పార్టీ కార్యకర్తలమే, పదవులు వచ్చినవారు ఎక్కువ కాదు, రాని వారు తక్కువ కాదని వెల్లడించారు. వారం రోజుల్లో పార్టీ కొత్త కమిటీని ప్రకటిస్తుంది.. అందులో మొత్తం 20 మందిని నియమిస్తాం.. 33 శాతం మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని రామచందర్ రావు చెప్పుకొచ్చారు.




# తెలంగాణను రక్షిందేది కేవలం కేసీఆర్ ఒక్కరే

- తెలంగాణ కల సాకారానికి ఆర్టికల్ 3 కీలకం
- కేసీఆర్ మళ్లీ సీఎంగా రావాలన్నది ప్రజల ఆకాంక్ష
- దళిత బంధు ద్వారా లక్షల మంది దళితుల జీవనశైలిలో మార్పు తెచ్చాం
- తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం
- రెవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధాల పరంపర – ఒక్క హామీ కూడా అమలు కాలేదు
- కేసీఆర్ హయాంలోనే ఉద్యోగ భద్రత, సంక్షేమం – కేటీఆర్

**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో ముందు చూపుతో అంబేద్కర్ గారు పెట్టిన ఆ ఆర్టికల్ కారణంగానే తెలంగాణ కల సాకారమైందని తెలిపారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేటలో నిర్వహించిన ఆత్మగౌరవ గర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొట్లాడితే బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్ఠించుకున్నామని. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు.

# వరంగల్ ఎయిర్‌పోర్టు.. భూసేకరణకు నిధులు విడుదల



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై 420 కేసు పెట్టాలి..

## - మాజీ మంత్రి ఆర్కే రోజా..



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** సంతకం పెట్టి హామీలు అమలు చేయాని చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై 420 కేసు పెట్టాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఆర్కే రోజా.. తిరుపతి జిల్లా నింద్ర మండలంలో రికాలింగ్ చంద్రబాబు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఇచ్చిన హామీలు అన్ని అమలు చేశానంటూ చంద్రబాబు సిగ్గు లేకుండా అబద్దాలు చెబుతున్నారంటూ మండిపడ్డారు.. అబద్దాలు చెప్పి అధికారంలోకి రావడం చంద్రబాబుకు అలవాటని వ్యాఖ్యానించిన ఆమె.. సంతకం పెట్టి హామీలు అమలు చేయాని చంద్రబాబు, పవన్ పై 420 కేసు పెట్టాలని డిమాండ్ చేశారు..

# తెలంగాణను రక్షించేది కేవలం కేసీఆర్ ఒక్కరే

దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26% శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. మంది పిల్లలను నా పిల్లలు అని చెప్పుకుంటున్నారు రేవంత్ రెడ్డి అపరిచితుడు సినిమాలో రాము, రెమో లాగా ప్రవర్తిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వ అరాచకాలు, దారుణాల నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేది ఒక్క కేసీఆర్ నాయకత్వమే అని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడిపే వారికే.. ఆదాయం తెచ్చే దమ్ము ఉంటుంది కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటుంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. తెలంగాణను బాగుచేసుకోవాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాల్సిందే గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటుకు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.



# ఐఏఎస్ శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్ కొట్టివేత..

దీంతో ఆమె సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ రెండో సారి ఆమె పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం శ్రీలక్ష్మి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌కు కొట్టివేస్తూ తుది తీర్పును వెలువరించింది. కాగా, సీబీఐ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు. ఓంఎసీకి అక్రమంగా మైనింగ్ లీజు అప్పగించారని కోర్టుకు తెలిపారు. ఓఎంసీకి లీజు కేటాయించేలా శ్రీలక్ష్మి చొరవతీసుకున్నారని ఆరోపించారు.



పలు దరఖాస్తులు వచ్చినా ఓఎంసీకి మాత్రమే లీజు మంజూరయ్యేలా చూశారని ధర్మాసనానికి తెలిపారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారని అనడానికి పక్కా ఆధారాలు ఉన్నాయని, సాక్ష్యాధారాలు పరిశీలించాకే ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ కోర్టు తీర్పును వెలువరించిందని కోర్టు దృష్టి తీసుకొచ్చారు. కేసులో సబితా ఇంద్రారెడ్డి , కృపానందంకు ఊరట కల్పించారని.. తనకు కూడా కేసు నుంచి విముక్తి కల్పించాలనుకోవడం సరికాదని, శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేయాలని సీబీఐ తరపు న్యాయవాది తన వాదనలు వినిపించారు. ఈ మేరకు ఇరు పక్షా వాదనలు విన్న ధర్మాసనం శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లుగా తీర్పును వెలువరించింది.

# 'ఏ ప్రభుత్వం అయినా బీసీలకు తల వంచాల్సిందే'..

## మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** బీసీలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. వెనుకబడిన వారి కోసం రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే తెలంగాణలో చేసి చూపించామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఏ ప్రభుత్వమైనా తలవంచాల్సిందే అని కీలక ప్రకటన చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు సాధ్యమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించడం చేతకాకపోతే రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ రిజర్వేషన్లు ఎందుకు అమలుకావో చూస్తామని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. బీసీ వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# హెచ్‌సీఏ జనరల్ సెక్రెటరీ దేవరాజ్ అరెస్ట్..



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అవకతవకల కేసులో మరో కీలక పరిణామం వెలుగులోకి వచ్చింది. హెచ్‌సీఏ జనరల్ సెక్రెటరీ దేవరాజ్‌ను శుక్రవారం సాయంత్రం సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. హెచ్‌సీఏ స్కాం కేసులో ఏ2గా ఉన్న దేవరాజు.. ఉప్పల్ ఇన్ స్పెక్టర్ సమాచారంతో సీఐడీ నుంచి తప్పించుకున్నాడు. అతడ్ని పట్టుకోవడానికి 36 గంటల పాటు నిర్విరామంగా పని చేసి పూణెలో సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్, భద్రాచలం, కాకినాడ, వైజాగ్, తిరుపతి, నెల్లూరు, చెన్నై, కాంచీపూరం, బెంగళూరు, పూణె, యానాం నగరాల్లో తిరిగిన దేవరాజు.. ఇతర రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో దేవరాజును సీఐడీ అధికారులు పట్టుకున్నారు. కాగా, హెచ్‌సీఏపై కేసు నమోదైన తర్వాత దేవరాజు 17 రోజుల్లో 7 రాష్ట్రాలు తిరిగినట్లు గుర్తించారు. ఇక, అతడ్ని పట్టుకోవడానికి 6 ప్రత్యేక బృందాలు గాలించాయి.

అయితే, దేవరాజ్ అరెస్ట్‌తో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేసులో అరెస్టు అయిన వారి సంఖ్య ఇప్పటి వరకు 6కు చేరింది. ఇదిలా ఉంటే.. ఈ కేసులో ముగ్గురు నిందితులకు శుక్రవారం బెయిల్ లభించింది. తమకు బెయిల్ మంజూరు చేయాలంటూ హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు సహా పలువురు మల్కాజ్‌గిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం.. హెచ్‌సీఏ ట్రెజరర్ శ్రీనివాస్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్‌లకు మాత్రమే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు జగన్ మోహన్ రావును కస్టడీకి ఇవ్వాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది.

# హీరోయిన్ల ఫోన్లను రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారు

**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని అన్నారు.

రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడటం తప్ప.. ఒక్క పనికూడా చేయడం లేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. ప్రైవేటు హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లకు రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారని ఆరోపించారు. మైహోంభుజాలో ఏ హీరోయిన్ దగ్గరకు వెళ్లావో కూడా మాకు తెలుసని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నువ్వు తిరిగిన 16 మంది విషయాలు కూడా తెలుసని స్పష్టం చేశారు. ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నందుకు రేవంత్ రెడ్డిపై ఈడీ, సీబీఐ విచారణ చేయాలని కోరారు. బ్రోకర్లతో కలిసి సినీ ఇండస్ట్రీలో ఉన్న వారి ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ఫోన్ హ్యాక్ చేస్తున్నారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని తెలిపారు. తన భార్య ఫోన్ కూడా హ్యాక్ చేశారని పేర్కొన్నారు. ఫోన్లు ట్యాప్ చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు చెప్పాడని అన్నారు. శుక్రవారం కేబినెట్ మీటింగ్ జరగాల్సి ఉందని.. కానీ తమ ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని చెప్పేందుకు మంత్రులంతా ఢిల్లీకి వెళ్లారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఢిల్లీలో పెద్ద పంచాయతీ అవుతుందని పేర్కొన్నారు. అందుకే కేబినెట్ సమావేశం రద్దు చేసుకుని ఢిల్లీలో పంచాయతీ నడుస్తుందని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై తేల్చేవరకు కేబినెట్ మీటింగ్‌కు రామని మంత్రులు చెప్పారంట అని అన్నారు. ఈ వ్యవహారంలో రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు.

# రేవంత్ రెడ్డి బీసీ సమాజాన్ని అవమానించారు

## : రామచంద్రరావు



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ సెటైర్లు వేశారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు, ఆయన కులం ఏంటి?" అని ప్రశ్నించారు. అయితే, పార్టీలో పోస్టుల కోసం ఒత్తిడి చేయొద్దు అన్నారు. మనం అందరం పార్టీ కార్యకర్తలమే, పదవులు వచ్చినవారు ఎక్కువ కాదు, రాని వారు తక్కువ కాదని వెల్లడించారు. వారం రోజుల్లో పార్టీ కొత్త కమిటీని ప్రకటిస్తుంది.. అందులో మొత్తం 20 మందిని నియమిస్తాం.. 33 శాతం మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని రామచందర్ రావు చెప్పుకొచ్చారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇచ్చిన సూచనల మేరకు పార్టీ నేతలు ఎక్కువ టూర్లు చేయాలని, కార్యకర్తల్ని కలవాలని రామచందర్ రావు పేర్కొన్నారు. పార్టీ అంతర్గత సమస్యలు కుటుంబ సమస్యల వంటివే, వాటిని బయటకు తీసుకురావద్దు అన్నారు. అలాగే, దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్‌ను లేదా మహేష్ గౌడ్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు.. మేము 42 శాతం రిజర్వేషన్‌కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని రామచందర్ రావు చెప్పారు.

# మెట్రోపై రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన లేదు.. సీఎం పచ్చి అబద్ధాలు..!

**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** హైదరాబాద్ మెట్రో ఫేస్– 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటుందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర– రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటుకు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.

ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్– బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్– ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది అని కిషన్ రెడ్డి తెలిపారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై 420 కేసు పెట్టాలి..

## మాజీ మంత్రి డిమాండ్..

నిరుద్యోగులను, పిల్లలు సహా అందరినీ ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు ఆర్కే రోజా.. సిగ్గు లేకుండా అడ్డదిడ్డంగా పెరిగిన అచ్చెన్నాయుడు.. ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే ఏపీ అమ్మేయాలని అంటున్నాడు అని మండిపడ్డారు.. ప్రతి నెల 1500 రూపాయలు మహిళలకు ఇస్తామని చెప్పి మోసం చేశారు.. రెండు కోట్ల మందికి ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా మోసం చేస్తున్నాడు.. హామీ ఇచ్చేటప్పుడు మీకు తెలియదా..? అని నిలదీశారు.. కేవలం అధికారం కోసమే హామీలు ఇచ్చారని దుయ్యబట్టారు.. ఇలాంటి వారికి ఓటు వేసినందుకు ప్రజలు సిగ్గుపడాలి.. కానీ, మనం సిగ్గుపడాల్సిన అవసరం లేదన్నారు రోజా.. ఇక, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఫ్రీ బస్సు అంటూ మోసం చేశారని మండిపడ్డారు.

మరోవైపు, శ్రీశైలం మాజీ బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి పెద్ద వెన్నుపోటుదారుడు అని ఫైర్ అయ్యారు రోజా.. నింద్ర మండలంలో ఒక్క అభివృద్ధి పని చేయలేదు.. సొంత చిన్నాన్న మాజీ మంత్రి చెంగారెడ్డికి వెన్నుపోటు పొడిచాడు, తరువాత నా దగ్గర పదవులు, లబ్ధిపొంది నాకు వెన్నుపోటు పొడిచాడు.. కానీ, ఇప్పుడు గాలి భాను ప్రకాష్ వెన్నుపోటు పోడవకుండా ఉంటారా? అని ప్రశ్నించారు.. నా వల్ల లబ్ధిపొంది నాకే వెన్నుపోటు పొడిచి ఇప్పుడు వెన్నుపోటు పార్టీలో చేరారంటూ సెటైర్లు వేశారు మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా..

# ఎస్తోనియా తో తెలంగాణ ప్రభుత్వ పరస్పర సహకారం..

తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ లో ఇంకా ప్రథమ దశలోనే ఉందని, వంద శాతం ప్రగతి సాధించిన ఎస్తోనియా తమకు సాంకేతిక సహకారం అందించాలని శ్రీధర్ బాబు కోరారు. వాణిజ్యం, ఏఐ సాంకేతికతలో కూడా కలిసి పనిచేయాలన్న ఆకాంక్షను ఆయన వెలిబుచ్చారు. ప్రజా సేవల విభాగాలను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు ఇ–గవర్నెన్స్ కీలకమని ఆయన తెలిపారు. 'ఇందులో ఎస్తోనియా తోడ్పాటును కోరుతున్నాం. సైబర్ సెక్యూరిటీలో కూడా పరస్పరం సహకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణాలో గణనీయ అభివృద్ధి సాధించిందన్నారు. ఇటీవల పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో హైదరాబాద్ లో తయారైన డ్రోన్లు తమ శత్రుదేశానికి భారీ నష్టం కలిగించాయన్నారు. భవిష్యత్ యుద్ధాలు డ్రోన్లు, సైబర్ దాడులతోనే జరుగుతాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తిలో ముందున్నామన్నారు. ఈ రంగాల్లో కూడా కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలన్నారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ చేసిన అభ్యర్థనకు శ్రీధర్ బాబు స్పందించారు. తమ ప్రభుత్వ అధికారుల బృందం వస్తుందని, విద్య, ఇ గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్ లో పరస్పరం సహకరించుకునే విషయంపై చర్చిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీ సేవ) కార్పోరేషన్ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.


# ఆయన లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదు

బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు.

సీఎం రేవంత్ అసత్యాలతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే, లేకపోతే భాస్కర్ అవార్డు అయినా ఇవ్వొచ్చు అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సీఎం రేవంత్ లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదని, ప్రజాసేవతోనే మేము రాజకీయాల్లోకి వచ్చాం అని అన్నారు.

ఇక బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధాల ద్వారా అధికారంలోకి వచ్చారు. అటువంటి వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు బీసీలను, సామాజిక గౌరవాన్ని అవమానించడమేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేపలు పట్టేవారిని మంత్రి చేశాను, బట్టలు ఉతికేవారిని ఎమ్మెల్యే చేశానన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ వ్యక్తిత్వంపై కాంగ్రెస్ నాయకులు దూషణలు చేస్తున్నారని మల్లేశ్ మండిపడ్డారు. కేటీఆర్ హీరోయిన్లకు ఫోన్ చేస్తుంటే, మీరు డోర్ దగ్గర కావలిచేస్తున్నారా..? అంటూ కౌంటర్ వేశారు. అలాగే పార్టీ మారిన నేతలపై కూడా మల్లేశ్ తీవ్రంగా స్పందిస్తూ.. అలాంటి పిచ్చికుక్కలను తొండలెక్కించి కొట్టాలి.. రేవంత్ కూడా భవిష్యత్తులో వారిపై వాత పెడతాడన్నారు.


# వరంగల్ ఎయిర్‌పోర్టు.. భూసేకరణకు నిధులు విడుదల



**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (ఏఏఐ) నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది.

# రూ.2లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన డిప్యూటీ కమిషనర్

**న్యూస్ డెస్క్, 25 జూలై (కెరటం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఏసీబీ సిటీ రేంజ్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. సర్కిల్‌లోని ఓ హోటల్‌లో ఎలాంటి నిబంధనలు పాటించడకపోవడంతో సీజ్ చేస్తానని హోటల్ యజమానిని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ బెదిరించారు. హోటల్‌ను సీజ్ చేయకుండా ఉండాలంటే రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో హోటల్ యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పథకం ప్రకారం హోటల్ యజమాని రూ.2 లక్షలు తీసుకొని సర్కిల్ కార్యాలయంలో రవి కుమార్‌కు అందజేశారు. అదే సమయంలో ఏసీబీ అధికారులు తనిఖీలకు వచ్చి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



మీడియా పేరుతో అధిక డబ్బులు డిమాండ్

హోటల్ యజమానిని లంచం డిమాండ్ చేసిన సమయంతో తక్కువ లంచం ఇస్తానని హోటల్ యజమాని డిప్యూటీ కమిషనర్‌కు చెప్పగా.. మీడియా వాళ్లకు డబ్బులు ఇవ్వాలని అధిక డబ్బులు డిమాండ్ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. మీడియాను అడ్డుపెట్టుకొని అధిక వసూళ్లకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే ఎవరైనా మీడియా ప్రతినిధులు నిజంగా ఇందులో పాత్ర వహించారా అనే విషయంపై ఆరా తీస్తున్నట్లు చెప్పారు. రవికుమార్ ఇంట్లోనూ సోదాలు నిర్వహించిన అనంతరం అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## అసంపూర్తిగా రోడ్డుతో అవస్థలమయం



**రఘునాథపాలెం, 25 జూలై (కెరటం న్యూస్):** ఖమ్మం టూ ఇల్లందు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవటం వల్ల ప్రజలు అవస్థల పాలవుతున్నారని త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ ప్రతినిధి బృందం రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరం క్రితం రోడ్డు పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. నిత్యం ఈ మార్గంలో భారీ లారీలు, బస్సులు, ఇతర వాహనాలు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటాయన్నారు. ఇల్లెందు కొత్తగూడెం ప్రాంతాల నుంచి ఖమ్మం రోజు వేలాదిమంది ఈ రోడ్డు గుండానే ప్రయాణిస్తున్నారని అన్నారు. అలాంటి ముఖ్యమైన దారి లో రోడ్డంతా తవ్వి.. కంకర పోయడం వల్ల వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయని, ఇప్పటికే పలువురు గాయపడ్డారని చెప్పుకొచ్చారు. స్కూల్ కు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు రోడ్డుపై ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు పరిధిలోని మంచుకొండ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోవడంతో ప్రక్కవైపు మరొక దారిని ఏర్పాటు చేశారని,,, అది కూడా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకి నీళ్లతో నిండిపోయిందని దీనివల్ల రాకపోకలకు ఆటంకం మరింత ఇబ్బందిగా మారిందన్నారు. నాసిరకం పనుల వల్ల చిన్న వర్షానికే రోడ్ అంతా బురద మయంగా మారిందన్నారు. గతంలో ఇదే రోడ్డుపైన ఎండాకాలం దుమ్ము ధూళి లేసి ప్రజలు ఇబ్బంది పడ్డారని,, మళ్లీ వర్షాలకు బురదతో మరొక రకంగా ఇబ్బంది పడుతున్నారు అని వారు గుర్తు చేశారు. ఇదే రోడ్డు పై స్థానిక మంత్రి వస్తు వెళుతున్నాడే తప్పా రోడ్డు పనులపట్ల పర్యవేక్షణ లేదన్నారు. తక్షణమే సమీక్ష నిర్వహించి రోడ్డు పనులను పూర్తి చేయాలన్నారు. నాశరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గూగులోత్ కుమార్, షేక్ ఇమామ్, రహీం, ఖాదర్, రవీందర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ



**ఖమ్మం టౌన్, 25 జూలై (కెరటం న్యూస్):** ఖమ్మం నగరం చెందిన సిపిఎం పార్టీ కార్యకర్త నాగులు మీరా కి సిపిఎం పార్టీ 52 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం మాట్లాడుతూ నాగుల్ మీరా గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే నా అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు గత సంవత్సర కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికే పరమేతమైనాడు ఈ విషయాన్ని 52 వ డివిజన్ పార్టీ స్థానిక ప్రముఖుడైన సుభాష్ సహకారంతో రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఇప్పించడం జరిగింది సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడ పట్ల సుదర్శన్ దాత సుభాష్ గారు సిపిఎం నాయకులు ఎస్కే చిన్న హుస్సేన్ ఏఎం రెడ్డి సిహెచ్ భద్రం ఎస్ కే పెద్ద హుస్సేన్ ఎస్కే షఫీ ఎస్ కే బుడెన్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలి



**ఖమ్మం టౌన్, 25 జూలై (కెరటం న్యూస్):** వికలాంగుల ఉద్యోగాల ప్రమోషన్ లలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలి వికలాంగుల ఉద్యోగాల ప్రమోషన్ లలో 4శాతం రిజర్వేషన్ తగినంత ప్రాతినిధ్యం (అడ్డం రోస్టర్ తో సంబంధం లేకుండా షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల రిజర్వేషన్ మాదిరిగా అమలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఖమ్మం పట్టణానికి వచ్చిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని. వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కంచర్ల పృథ్వీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గోవిందు కృష్ణయ్య, ట్రెజరర్ జె.శ్రీనివాస రావు, వైస్ ప్రెసిడెంట్ డి. వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైరా ఎమ్మెల్యే బర్త్ డే వేడుకలు



**వైరా, 25 జూలై (కెరటం న్యూస్):** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు అధ్యక్షతన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ స్వీట్స్ పంచిపెట్టి ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. సందర్భంగా వైరా నియోజకవర్గంలో ఆటో యూనియన్ డ్రైవర్స్ కు గౌరవ ఎమ్మెల్యే చేతుల మీదగా యూనిఫామ్ (కాకి చొక్కా) పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైవర్స్ సమస్యలను పరిష్కరిస్తామని వారి సంక్షేమం కోసం ఈ సందర్భంగా తెలియజేసినారు. సందర్భంగా పెద్ద ఎత్తున అన్ని సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు చల్లా ప్రతిభా రెడ్డి, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ వైరా పురపాలక సంఘ అధ్యక్షుడు సూతకాని జైపాల్, వైరా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, మట్టూరి వెంకటేశ్వరరావు, రాంపూడి రోశయ్య, పమ్మి అశోక్, బిడికె రత్నం, పణితి శ్రీను, పల్లపు కొండలు, దర్నా రాజశేఖర్, శీలం చంద్రశేఖర్, వీరంశెట్టి సీతారాములు, గరిడేపల్లి కిషోర్, తెళ్ళూరి వీరయ్య, నర్వనేని అశోక్, చప్పిడి వెంకటేశ్వరరావు, షేక్ సైదా, షేక్ పందు, బత్తుల గీత, తేజవత్ బాలమ్మ, మేదూరి రామారావు, నాగనబోయన క్రిష్ణ, నర్వనేని గోపాలరావు, పుల్లంరాజు, పెద్దప్రోలులక్ష్మయ్య, కన్నెగంటి హుస్సేన్, ఆది ఆనందరావు, కురాకుల ప్రసాద్, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## ప్రజా భవన్ లో బోనాల సందడి





**హైదరాబాద్ బ్యూరో, 25 జూలై (కెరటం న్యూస్):** ప్రజాభవన్ నందు ఆషాఢ మాసం సందర్భంగా నల్ల పోచమ్మ దేవాలయంలో డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గారి ఆధ్వర్యంలో బోనాలు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నందిని విక్రమార్క గారు బొనమెత్తారు వారి కూమారులు సూర్య విక్రమాదిత్య,సహేంద్ర విక్రమాదిత్య లు బోనాలు ఎత్తుకుని మరియు పోతురాజుల నృత్యాలుతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన నందిని విక్రమార్క గారు అనంతరం అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ "బోనాల జాతర" శుభాకాంక్షలు తెలిపారు.

## నిద్రమత్తులో డ్రైవింగ్.. ఇంటి గోడెక్కిన కారు



**హైదరాబాద్,25 జూలై (కెరటం న్యూస్):** దుండిగల్ పరిధి శంభీపూర్‌లో కారు బీభత్సం సృష్టించింది. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి ఎగిరి సమీపంలోని ఇంటిగోడపై పడింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు క్రేన్ సాయంతో కారును కిందకు దించారు. ప్రమాద సమయంలో కారులో ఉన్న ఇద్దరికి గాయాలైనట్టు సమాచారం. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఘటన జరిగిందని, డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడని స్థానికులు చెబుతున్నారు.

## కాంగ్రెస్ తొత్తులుగా అధికారులు : మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం



**గట్టుప్పల్,25 జూలై (కెరటం న్యూస్):** ఎన్నికల కోడ్ నిబంధనలు లేకున్నా, బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలను సిబ్బందిని పంపి మండల అధికారులు కావాలని తొలగించడం సరికాదని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా పనిచేస్తున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు విద్వేషాలు రెచ్చగొట్టడం మంచి సంప్రదాయం కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్యయుతంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే, కాంగ్రెస్ పార్టీ నేతలు మరుసటి రోజే ఊరంతా ఆ పార్టీ నేతలకు సంబంధించిన ఫొటోలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు.

గట్టుప్పల పద్మశాలి వైకుంఠధామం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకుడు, మాజీ ప్రజా ప్రతినిధిగా ఆహ్వానిస్తేనే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నానని, కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు రెచ్చగొట్టి అధికారులతో శిలాఫలకాన్ని తీసేపియడం విద్వేష రాజకీయాలకు తావుతీస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు అభివృద్ధి కోసం పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, తేరట్‌పల్లి మాజీ ఎంపీటీసీ గోరేగే సత్తయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, నాయకులు చిలుకూరి అంజయ్య, పున్న కిశోర్, కర్నాటి వెంకటేశం, నేలంటి వెంకటేశం, నారని జగన్, బావండ్ల శ్రీనివాస్, కర్నాటి అబ్బయ్య, చెరుపల్లి నాగేశ్, పున్న ఆనంద్, దుబ్బాక మల్లేశం, గుర్రం యాదయ్య, తిగుళ్ల ఈశ్వరప్ప, చిలివేరు అయోధ్య పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడల్లో సత్తా చాటేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి : ఎంజీయూ వీసీ



**రామగిరి,25 జూలై (కెరటం న్యూస్):** మహాత్మాగాంధీ యూనివర్సిటీతో పాటు అనుబంధంగా ఉన్న కళాశాలలోని విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల్లో సత్తా చాటేలా వారిని తీర్చిదిద్దాలని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ 2025 -2026 విద్యా సంవత్సరం క్రీడా ప్రణాళిక ఆమోదం- సమీక్ష సమావేశం శుక్రవారం వర్సిటీలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించారు. సమావేశానికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసినట్లు, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు.

సమావేశంలో అంతర కళాశాల క్రీడా పోటీల నిర్వహణ, క్రీడాంశాల ఆమోదం, కోచింగ్ క్యాంపుల నిర్వహణ, కొత్త క్రీడాంశాలను ప్రవేశపెట్టడం, అంతర్ కళాశాలలు, అంతర విశ్వవిద్యాలయ క్రీడా పోటీల్లో విద్యార్థుల ఎంపికలు, కోచింగ్ క్యాంపుల నిర్వహణకు బడ్జెట్ ఆమోదం, కోచింగ్ క్యాంపులకు అభ్యర్థుల ఎంపిక విధానాల రూపకల్పన వంటి అంశాలపై చర్చించి ఒక్కొక్కటిగా ఆమోదించారు. గతంలో నిర్వహించిన 35 క్రీడాంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఈ దఫా నైపుణ్యాలు గల విద్యార్థులను ఎంపిక చేయాలని సూచించారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ హరీశ్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలలు విధిగా క్రీడా సదుపాయాలను కల్పించాలన్నారు. 22 ఆగస్టు, 2025 నుండి మొదలయ్యే అంతర కళాశాల క్రీడా పోటీలు నవంబర్ 22, 2025 వరకు వివిధ అంశాలలో నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఫిజికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ రాజేశ్ కుమార్, స్పోర్ట్స్ బోర్డ్ కో ఆర్డినేటర్ శివ శంకర్, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వై.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆర్.మురళి, స్పోర్ట్స్ బోర్డ్ సభ్యులు డా.శ్రీదేవి, డా.కె ప్రేమ్‌సాగర్, డా.మిర్యాల రమేశ్, ఫ్రాన్సిస్ వివిధ కళాశాల పీడీలు పాల్గొన్నారు.

# మైనర్‌పై అత్యాచారం.. క్రికెటర్ యశ్ దయాళ్‌పై పోక్సో కేసు నమోదు!




స్పోర్ట్స్ న్యూస్,25 జూలై (కెరటం న్యూస్):బెంగళూరు (ఆర్సీబీ) ఫాస్ట్ బౌలర్ యశ్ దయాళ్‌పై మరో కేసు నమోదైంది. క్రికెట్‌లో అద్భుత కెరీర్ చూపిస్తానని నమ్మించి.. రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని జైపూర్‌కు చెందిన ఓ యువతి ఆరోపణలు చేసింది. యువతి ఫిర్యాదు మేరకు జైపూర్ పోలీసులు యశ్ దయాళ్‌పై పోక్సో కేసు నమోదు చేశారు. ఇటీవల ఘజియాబాద్‌కు చెందిన ఒక అమ్మాయి ఆర్సీబీ ఆటగాడిపై ఫిర్యాదు చేసింది. వివాహం పేరుతో యశ్ తనను లైంగికంగా వాడుకున్నాడని ఆరోపించింది.

'ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా జైపూర్‌లో తొలిసారి యశ్ దయాళ్‌ను కలిశా. క్రికెట్ కెరీర్ గురించి మాట్లాడుదామని సీతాపురలోని ఓ హొటల్‌కు నన్ను పిలిచి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆపై నన్ను బ్లాక్‌మెయిల్ చేస్తూ.. రెండేళ్ల పాటు పలుమార్లు అత్యాచారం చేశాడు. మంచి క్రికెట్ కెరీర్ చూపిస్తానంటూ యశ్ నన్ను మోసం చేశాడు' అని జైపూర్ యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. మొదటిసారి అత్యాచారానికి గురైనప్పుడు ఆమె మైనర్. అమ్మాయి వయసు 17 ఏళ్లు కావడంతో.. పోక్సో చట్టం కింద దయాళ్‌పై జైపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. గాజియాబాద్ యువతి కేసు విషయంలో అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించగా.. అరెస్టుపై స్టే విదించిన విషయం తెలిసిందే.

యశ్ దయాళ్ ఐపీఎల్ 2022లో గుజరాత్ టైటాన్స్ తరపున ఎంట్రీ ఇచ్చాడు. 2024 నుండి ఆర్సీబీలో భాగంగా ఉన్నాడు. ఆర్సీబీ ఐపీఎల్ 2025లో టైటిల్‌ను గెలవడంతో యశ్ ముఖ్యపాత్ర పోషించాడు. 13 వికెట్లు పడగొట్టి జట్టుకు తన సహకారం అందించాడు. అతడికి ఇది రెండో ఐపీఎల్ టైటిల్. 2022లో గుజరాత్ టైటాన్స్ టైటిల్ గెలిచిన జట్టులో యశ్ సభ్యుడు. ఇప్పటివరకు 43 ఐపీఎల్ మ్యాచులు ఆడిన అతడు 41 వికెట్స్ పడగొట్టాడు.

# ఆ ముగ్గురు స్టార్లు రూ.100 కోట్ల పైగానే సంపాదిస్తారు: రవిశాస్త్రి



స్పోర్ట్స్ న్యూస్,25 జూలై (కెరటం న్యూస్): ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌ను ఎక్కువ దేశాలు ఆడకపోయినా.. ఆదరణకు మాత్రం కొదవలేదు. ఇక భారత్‌లో సంగతి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆటలో అద్భుత ప్రదర్శన చేసిన వారిని ఫ్యాన్స్ నెత్తిన పెట్టుకుంటారు. దీంతో క్రికెట్ ఆడటం వల్లనే కాకుండా ప్రకటనల ద్వారా స్టార్ క్రికెటర్లు భారీ మొత్తమే సంపాదిస్తారు. ఈ జాబితాలో ఇతరులతో పోలిస్తే క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్, ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ ఆదాయం రూ.కోట్లలోనే ఉంటుంది. ఇప్పటికీ వీరు యాడ్స్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. మాజీ క్రికెటర్ రవిశాస్త్రి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు. ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్లతో కలిసి ఓ చర్చా కార్యక్రమంలో రవిశాస్త్రి పాల్గొన్నాడు. ఈసందర్భంగా 'భారత సూపర్ స్టార్ క్రికెటర్లు ఎంత సంపాదిస్తారు?' అని రవిశాస్త్రిని మైకెల్ వాన్ అడిగాడు. దానికి మాజీ ప్రధాన కోచ్ సమాధానం ఇచ్చాడు."వారు చాలా సంపాదిస్తారు. చాలావరకూ ఎండార్స్‌మెంట్ల ద్వారానే వస్తుంది. కచ్చితంగా పది మిలియన్ల పౌండ్లు పైనే ఉంటుందని చెప్పగలను. ఒక్కో పౌండ్ సగటున రూ.100 వేసుకుంటే.. రూ.100 కోట్ల పైనే సంపాదన ఉంటుంది. సచిన్, ధోనీ, విరాట్ వంటి క్రికెటర్లు తమ కెరీర్ సమయంలోనూ కనీసం 15-20 ప్రకటనల్లో నటించేవారు. ఇంకా చాలా చేసే అవకాశం ఉండేది. కానీ, వారు చాలా మ్యాచులు ఆడటంతో కుదరలేదు. లేకపోతే ఇంకా ఎక్కువగానే ఆదాయం వచ్చి ఉండేది. ఇప్పటికీ వారు ప్రకటనల్లో కనిపిస్తూ సంపాదిస్తున్నారు" అని రవిశాస్త్రి వెల్లడించాడు. ఈ సమాధానంతో ఇంగ్లాండ్ మాజీలు ఆశ్చర్యం వ్యక్తం చేయడం గమనార్హం.

# గ్లామర్ డోస్ పెంచేసిన కృతి




మూవీ న్యూస్, 25 జూలై (కెరటం న్యూస్): తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టి.. కానీ ఈ అదృష్టం అమ్మడుకి ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను ఓవర్ నైట్ స్టార్ నుంచి ఓవర్ డౌన్ అయిన స్టార్‌కి మార్చేశాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది.

చివరగా.. 'మనమే' చిత్రతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జీనీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హొప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెంట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టేన్స్ ఇస్తున్న సమయంలో, కృతి శెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది.

అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది.

# ఓటీటీలోకి విజయ్ ఆంటోనీ 'మార్గన్'..



మూవీ న్యూస్, 25 జూలై (కెరటం న్యూస్): విజయ్ ఆంటోనీ ప్రధాన పాత్రలో రూపొందిన క్రైమ్ థ్రిల్లర్ 'మార్గన్: ది బ్లాక్ డెవిల్' . ఇటీవల విడుదలైన ఈ సినిమా ఆడియన్స్‌కు థ్రిల్ పంచింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. తమిళ వెర్షన్‌తో పాటు తెలుగు, మలయాళంలోకి కూడా అందుబాటులోకి వచ్చింది. లియో జాన్ పాల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అజయ్ దిషాన్, సముద్రఖని కీలకపాత్రల్లో కనిపించారు.

# టొరంటో చిత్రోత్సవాల్లో బయాన్



మూవీ న్యూస్, 25 జూలై (కెరటం న్యూస్): బాలీవుడ్ సీనియర్ నాయిక హ్యూమా ఖురేషీ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'బయాన్'. బికాస్ రంజన్ మిశ్రా దర్శకుడు. తాజాగా ఈ చిత్రం టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 (టీఐఎఫ్ఎఫ్)కు ఎంపికైంది. ఇందులో భాగంగా డిస్కవరీ విభాగంలో ప్రదర్శితం కానుందీ చిత్రం. ఈ ఏడాది ఈ విభాగంలో ఎంపికైన ఏకైక భారతీయ చిత్రం ఇదే కావడం విశేషం. ఈ విషయాన్ని తెలుపుతూ.. ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది హ్యూమా. "మా సినిమా టీఐఎఫ్ఎఫ్‌లో డిస్కవరీ విభాగంలో ప్రదర్శితం కానుందనే విషయాన్ని తెలియజేయడానికి మేము గర్వపడుతున్నాం" అనే వ్యాఖ్యను జోడించింది. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌లో డిటెక్టివ్ రూహిగా కనిపించనుందామె.

# హైట్ కాదు హిట్ కావాలి.. ఎవరైనా నేను రెడీ



మూవీ న్యూస్, 25 జూలై (కెరటం న్యూస్): కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ యువతలో క్రేజ్ సంపాదించుకున్న బ్యూటీ ఇవానా. 'లవ్ టుడే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, మొదటి చిత్రంతోనే తన పాత్రలోని హావభావాలు, ఫ్రెష్ ఎనర్జీతో బాగా ఆకట్టుకుంది. ఇక తాజాగా 'సింగిల్' సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఈ బ్యూటీ, కేతిక కంటే ఎక్కువగా రెస్పాన్స్ అందుకుంది. అయితే టాలీవుడ్‌లో ప్రజంట్ స్టార్ హీరోలతో జోడీ కట్టే అవకాశాలు రావడానికి, వయసు పెద్ద అడ్డంకి కాదు. ప్రస్తుతం హవా కొనసాగిస్తున్న యంగ్ హీరోలతో నటించేందుకు ఆమె పర్‌ఫెక్ట్. కానీ హైట్ విషయంలో చూసుకుంటే ఆమె ఎత్తు 5 అడుగులు మాత్రమే అయినా, కెమెరా యాంగిల్స్ ద్వారా ఆ లోపాన్ని కవర్ చేయవచ్చు. అయితే ఇదే విషయం మీద తాజాగా ఇవానా ఇంట్రెస్టింగ్ కామెంట్ చేసింది.'నటికి హైట్ పెద్ద అడ్డంకి కాదు. రష్మికా మందన్నా కూడా చాలా పొట్టి అయినప్పటికీ నేషనల్ క్రష్‌గా మారింది. ఇప్పుడు పాన్ ఇండియా క్రేజ్‌తో దూసుకెళ్తోంది' అని ఉదాహరణ కూడా ఇచ్చింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో అవకాశాల కోసం పూర్తిగా ఫోకస్ పెట్టిన ఇవానా, ట్రెండింగ్ యంగ్ డైరెక్టర్స్‌తో కమిట్ అవ్వాలనే ఉద్దేశంతో ఉన్నట్టు సమాచారం. త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ఓ కొత్త సినిమా అవకాశాన్ని దక్కించుకుందని టాక్. ఇక మిగతా నిర్మాతలు, దర్శకులు ఈ యువనటి టాలెంట్‌ను ఎప్పటికైనా గుర్తించి, మంచి అవకాశాలు ఇస్తారో చూడాల్సిందే!